క్లుప్తంగా

వెండి ఆభరణం బహూకరణ



కోటంక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

గార్లదిన్నె: కోటంక గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఓ భక్తుడు 138 గ్రాములు వెండి ఆభరణం అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు దామోదరాచార్యులు మాట్లాడుతూ పుప్పాల గ్రామానికి చెందిన కుచ్చల గోత్రికులు సుధాకర్, భార్య శ్యామల వెండి ఆభరణాన్ని అందించారన్నారు.

3న కోటంకలో లక్ష దీపోత్సవం

గార్లదిన్నె: కోటంక గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో డిసెంబర్ 3న లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సుబ్బిరెడ్డి, ఈఓ బాబు ఆదివారం తెలిపారు. సాయంత్రం 6: 15 గంటలకు లక్ష దీపోత్సవం ఉంటుందని, రాత్రి 9 గంటలకు భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయభాస్కర్

గార్లదిన్నె: గార్లదిన్నె,తిమ్మంపేటలో అధికారులు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఎంపీడీఓ విజయ భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గార్లదిన్నె సర్పంచు సుబ్బమ్మ, తిమ్మంపేట సర్పంచు భార్గవి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి ,ఉప సర్పంచు షేక్షావలి, కనంపల్లి ఎంపీటీసీ గీతాభవానీ , ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, ఎంఈఓ వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

గుత్తి వాసికి జాతీయ ఉత్తమ ఆర్గానిక్ రైతు అవార్డు



అవార్డు అందుకుంటున్న ఇసికాల గోపాల్ గుప్తా

గుత్తి: గుత్తికి చెందిన ఇసికాల గోపాల్ గుప్తా జాతీయ స్థాయి ఉత్తమ ఆర్గానిక్ రైతు అవార్డు ఆదివారం అందుకున్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీకి చెందిన లీగల్ సర్వీసెస్ రైట్ ప్రొటెక్షన్ సంస్థ సమాజానికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను ఆర్గానిక్ అవార్డులకు ఎంపిక చేసింది. లీగల్ సర్వీసెస్ రైట్ ప్రొటెక్షన్ సంస్థ వ్యవస్థాపకులు రామదాసప్ప నాయుడు , రిటైర్డ్ జడ్జి కిష్టప్ప చేతుల మీదుగా ఇసికాల గోపాల్ గుప్తా అవార్డు అందుకున్నారు.

రేపు రక్తదాన శిబిరం

గుంతకల్లు: ఈనెల 28న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి ఈనెల 29 నాటికి ఏడాది పూర్తవుతుంది. అదే రోజు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరానికి ఎమ్మెల్యేతోపాటు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హాజరువుతున్నట్లు తెలిపారు.

'మన్ కీ బాత్' వీక్షణ



గుంతకల్లులో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న దృశ్యం

గుంతకల్లు: దేశ ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రయాణికుల కొరకు ప్రత్యేక ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేసి విక్షింపజేసినట్లు సీనియర్ డీసీఎం మనోజ్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రధాన రైల్వేస్టేషన్లలతో ఫ్లాట్ ఫారం, లాంచ్‌లు, ప్రవేశ ద్వారాల్లో ఎల్ఈడీటీవీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

కల్లూరులో చైన్ స్నాచింగ్

గార్లదిన్నె: కల్లూరులో ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో చైన్ స్నాచింగ్ జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. తరిమెల రోడ్డులో శ్రీదేవి అనే మహిళ కిరాణాదుకాణం నిర్వహిస్తోంది. గుర్తు తెలియని యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి సిగరెట్ కొనుగోలు చేశాడు. మహిళ చిల్లర ఇస్తుండగా, మెడలోని 4 తులాల తాళిబొట్టు గొలుసు లాక్కొని సంజీవరెడ్డి సర్కిల్ వైపు వెళ్లిపోయాడు. మహిళ గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి చూసే సరికి దుండగుడు ఉడాయించాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మన రాజ్యాంగం మహోన్నతం









బుక్కరాయసముద్రంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తాడిపత్రి, గుత్తి,గార్లదిన్నెలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు

- రాజ్యాంగ దినోత్సవంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: భారత రాజ్యాంగం మహోన్నతమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పూల మాలలు వేశారు. నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ పార్వతి, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, కొండమ్మ, ఎస్సీసెల్ మండల కన్వీనర్ కాటమయ్య, నాయకులు గంగరాజు, కుళ్లాయప్ప, చిన్ని క్రిష్ణ, నాగేశ్వరరావు, రషీద్, నాయకులు పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, చంద్ర మోహన్, కొండన్న, సాకే లక్ష్మీనారాయణ, పురుషోత్తం పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ సునీత పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల ఎంపీడీఓ తేజోత్స్న, ఏఓ శ్రీవాణి, ఎంపీటీసీ శివారెడ్డి, బుల్లే నారాయణస్వామి, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, సెక్రటరీ సాదిక్ పాల్గొన్నారు.

తాడిపత్రి: పట్టణంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, యువ నాయకుడు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. తాడిపత్రి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ షాజిదా బేగం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, హెల్పర్లు వేడుకలు జరిపారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు జావీద్, ఎంఆర్‌పీఎస్ నాయకులు గురుశంకర్, మాజీ కౌన్సిలర్లు డీవీ కుమార్, బాబు, ఎంపీటీసీ రవికుమార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. గార్లదిన్నె బస్టాండ్ సర్కిల్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ విజయ భాస్కర్ మాట్లాడారు. ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కదిరెప్ప, నాయకులు దేవా, ఆదినారాయణ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

గుత్తి రూరల్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శివాజీరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవీంద్రకుమార్, బీఎఫ్‌టీ రత్నాలు, ఉపాధి సిబ్బంది రంగయ, ఈశ్వర్, గోపాల్, వాసు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘం నాయకులు సుంకన్న, రంగస్వామి, కృష్ణ భూపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

గుత్తి రూరల్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శివాజీరెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ రవీంద్రకుమార్, బీఎఫ్‌టీ రత్నాలు, ఉపాధి సిబ్బంది రంగయ్య, ఈశ్వర్, గోపాల్, వాసు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ని అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి, పట్టణ కన్వీనర్ పీరా, మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, ఫరూక్, నరేష్, కేవీ రమణ, పట్టణ, సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు భీమలింగ, మల్లికార్జున, మైనార్టీ నాయకులు వెల్డింగ్ రవూఫ్ , సీనియర్ నాయకులు రంగ నాయకులు, నిర్మలా రెడ్డి, అంజన్ ప్రసాద్, అసేని, సునీల్, అరటి పండ్ల చంద్ర, హమాలి రామాంజి, జీపు రమణ, అబ్దుల్, గద్దల నాగేంద్ర,హరినాథ్ రెడ్డి, రమేష్‌రెడ్డి, నారాయణ స్వామి, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

యల్లనూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. లైబ్రేరియన్ ప్రకాష్‌రెడ్డి రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు.

యాడికి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ అధ్యక్షతన సచివాలయ సిబ్బందితో కలిసి బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు.



గుంతకల్లులో అంబేద్కర్ విగ్రహానికి నివాళి

శింగనమల: భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని వైస్ ఎంపీపీ విజయ అన్నారు. ఆదివారం శింగనమలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎంపీడీఓ నిర్మలాకుమారి, ఎంఈఓ నరసింహరాజు, ఏపీఓ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు. కేజీబీవీ విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు.

గుంతకల్లుటౌన్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, ఆర్ట్స్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ గోపినాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సాలాబాయి, ఎన్ఎస్ఎస్ పీఓ శివప్రసాద్, నాగమణి, అధ్యాపకులు పాల్గొన్నారు.



శింగనమలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



గుత్తిరూరల్: అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, ఉపాధి సిబ్బంది



యాడికి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ లక్ష్మీనారాయణ

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: గతంలో ఇన్ని పథకాలు ఎప్పుడైనా చూశారా..ఇవే పథకాలు కొనసాగేందుకు మరోసారి సీఎం వైఎస్ జగనన్నను సీఎంగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కోరారు. ఆదివారం గోవిందపల్లి పంచాయతీలో ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లోని ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ప్రజలకు నచ్చిన పథకాలు ఒక్కటి కూడా ప్రవేశ పెట్టలేదన్నారు. ప్రజలకు గుర్తుండే పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగనన్న నాలుగున్నరేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటివద్దకే వలంటీర్లు వెళ్లి పథకాలు మంజూరు చేయిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ తేజోత్స్న, జెడ్పీటీసీ భాస్కర్, ఆలూరి రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచులు రాములమ్మ, పార్వతి, శ్రీనివాసరెడ్డి, ఎర్రిస్వామి, నియోజకవర్గ యువ నాయకుడు ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, ఎంపీటీసీ ఎర్రినాగప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు అంకే ముసలన్న, పూల నారాయణస్వామి, పుల్లారెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, కాశీ విశ్వనాథ్‌రెడ్డి, రాజు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారు..జాగ్రత్త

గుత్తి: ఓటరు జాబితా పరిశీలన పేరుతో పచ్చబ్యాచ్ ఓటర్ల వ్యక్తిగత వివరాలు సేకరిస్తోందని, అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఓటరు జాబితా పరిశీలన పేరుతో పచ్చ బ్యాచ్ రాజంపేట, నెల్లూరు ప్రాంతాల్లో ఓటర్ల వ్యక్తిగత వివరాలు దొంగలిస్తుండగా, స్థానికులు టీడీపీ శ్రేణులకు దేహశుద్ధి చేశారన్నారు. పోలీసులు కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. గుంతకల్లు, గుత్తి, పామిడి పరిధిలోనూ పచ్చబ్యాచ్ ఇలాంటి చర్యలకు పూనుకునే అవకాశం ఉందన్నారు.

టీడీపీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

గుంతకల్లుటౌన్: బాబూ ష్యూరిటీ ..భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల వ్యక్తిగత డేటా చోరీకి పాల్పడుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎస్.రామలింగప్ప నియోజకవర్గం ప్రజలను కోరారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల ఫోన్ నంబర్‌లతో పాటు వారి వ్యక్తిగత వివరాలు సేకరించి వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు టీడీపీ నేతలు కుట్ర పన్నుతున్నారన్నారు. ప్రజల ఆధార్, ఫోన్ నంబర్లు సేకరించి టీడీపీ యాప్‌లో నమోదు చేశాక వచ్చే ఓటీపీ నంబర్‌ను తెలుసుకొని ప్రజల డేటాను చోరీ చేస్తున్నారన్నారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కోఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్ మాబు, బీసీ, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు మార్కెట్ వెంకటేష్, ప్రతాప్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప

ఎన్‌సీసీ శిక్షణ..భవిష్యత్‌కు నిచ్చెన

గుంతకల్లుటౌన్: ఎన్‌సీసీ శిక్షణ.. భవిష్యత్తుకు నిచ్చెనలా పని చేస్తుందని రూరల్ సీఐ మహేశ్వరరెడ్డి, ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. ఆదివారం కళాశాలలో 74వ ఎన్‌సీసీ దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీఐ మహేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఎన్‌సీసీ కేడెట్లకు యూనిఫాం క్లాత్ అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డాక్టర్ సి.బాలకృష్ణ, అధ్యాపకులు జనార్దన్‌శాస్త్రి, ఓబులేసు, డాక్టర్ గోపినాయక్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు



కురగానిపల్లిలో ప్రత్యేక అలంకరణలో గంగమ్మ

నార్పల: మండలంలోని కురగానపల్లి గంగమ్మ గుడిలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంపల్లి పుల్లారెడ్డి, సరస్వతి దంపతులు 101 దీపాల స్టాండ్ వితరణగా అందించారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

పీఏబీఆర్ కుడికాలువ ద్వారా నీరందించండి



ఆలూరు సాంబశివారెడ్డికి విన్నవిస్తున్న ముకుందాపురం రైతులు

గార్లదిన్నె: పీఏబీఆర్ కుడికాలువ ద్వారా చెరువుకు నీరందించాలని ముకుందాపురం రైతులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డికి ఆదివారం విన్నవించారు. రైతులు మాట్లాడుతూ గ్రామంలో అధిక శాతం మంది చీనీతోటలు సాగు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు లేక, భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు తగ్గిపోయిందన్నారు. స్పందించిన ఆలూరి సాంబశివారెడ్డి అధికారులతో మాట్లాడి త్వరలోనే కాలువ ద్వారా చెరువు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ రైతులు గురుప్రసాద్, సుబ్బారెడ్డి, గంగాధర్, నాగరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రజకులు



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి కృతజ్ఞతలు తెలుపుతున్న రజకులు

గార్లదిన్నె / శింగనమల :మండలంలోని కమలాపురం రజకులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. రజకులు మాట్లాడుతూ గ్రామంలో ధోబీ ఘాట్ ఏర్పాటుకు స్థలం, నీటి సౌకర్యం లేక అవస్థలుపడుతుండేవారమన్నారు. ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి స్పందించి, రెవెన్యూ అధికారులతో మాట్లాడి ధోబీఘాట్‌కోసం ఎకరం భూమి కేటాయించినట్లు తెలిపారు. ధోబీఘాట్‌లో నీటి సౌకర్యం కల్పించారన్నారు. రజకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామచంద్ర, రజకులు రామాంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం ఆర్థికసాయం

తాడిపత్రి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న రాజు అనే వ్యక్తికి తాడిపత్రి ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు దోగూరు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి శంకర్, తదితరులు రూ.15,500 సాయం ఆదివారం అందించారు.

29లోపు గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

గుంతకల్లుటౌన్: స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న మైక్రోబయాలజీ, ఫిజికల్ డైరెక్టర్ గెస్ట్ లెక్చరర్ పోస్టుల కు ఈనెల 29లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య ఆదివారం తెలిపారు. డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

సీపీఐ సర్వ సభ్య సమావేశం

గుత్తి: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ , నియోజకవర్గ కార్యదర్శులు వీర భద్రయ్య, గోవిందు, రమేష్, మండల, పట్టణ కార్యదర్శులు రామదాసు, మాబు హాజరయ్యారు.

కబడ్డీకి పూర్వవైభవం తేవడమే లక్ష్యం

గుంతకల్లు రూరల్: కబడ్డీ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం అని కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ లక్ష్మణ్ తెలిపారు. కర్నూలు జిల్లా, గోనెగండ్లలో ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకూ 70వ ఆంధ్ర స్టేట్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉమెన్స్ కబడ్డీ చాంపియన్ షిప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక రాజేంద్ర ప్రసాద్ స్కూల్‌లో జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు ఆదివారం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

పెద్దపప్పూరు : మండలంలోని చిన్నపప్పూరు – చింతలపల్లి మధ్యలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శంకర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. తాడిపత్రి మండలం యర్రగుంటపల్లికి చెందిన శంకర్ పెద్దపప్పూరు నుంచి తాడిపత్రి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆగిన ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన శంకర్‌ను మెరుగైన చికిత్సనిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రత్‌చంద్ర తెలిపారు.

వైభవంగా కార్తీక పౌర్ణమి



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి



ధ్వజస్తంభం ఎక్కుతున్న యువకుడు

యాడికి: మండలంలోని శివాలయాలు, కోన రామలింగేశ్వర ఆలయాల్లో కార్తీక మాస పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయమే స్వామిని ప్రత్యేక పూలతో అలంకరించారు. రామలింగేశ్వరుడి ఆలయం వద్దనున్న జలపాతంలో, నీటి గుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు ఆలయం ముంగిట దీపాలు వెలిగించి, మొక్కులు చెల్లించుకున్నారు.

హరహర మహాదేవ..శంభోశంకర

యాడికి మండలంలోని పలు శివాలయాలు హరహర మహదేవ...శంభో శంకర అంటూ శివ నామస్మరణతో మార్మోగాయి. మండల కేంద్రంలోని శివ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం ఎదురుగా ఉన్న 65 అడుగుల ధ్వజ స్తంభం వద్ద ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, సర్పంచు అనురాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ ఆధ్వర్యంలో అర్చకుడు హరికృష్ణ శర్మ , ఆలయ కమిటీ చైర్మన్ బొంబాయి రామిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కొట్టాలపల్లికి చెందిన శేఖర్ ధ్వజస్తంభం పైకి ఎక్కి ఆకాశ దీపాన్ని వెలిగించాడు. శేఖర్‌ను బొంబాయి ఉమాదేవి, బొంబాయి రమేష్ నాయుడు సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బలరామయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు, ధ్వజస్తంభంపై దీపం వెలిగించిన శేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వైభవంగా జ్వాలాతోరణ

తాడిపత్రిటౌన్:పట్టణంలోని పురాతన ఆలయం బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జ్వాలా తోరణం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఉత్సవ విగ్రహాలతో జ్వాలాతోరణం కింద గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ ధర్మకర్త ఆంజనేయులు, ఈఓ సుబ్రమాణ్యం, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, జేసీ సూర్యనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి, కల్లూరు శ్రీనివాసులు, అంబటి రాఘవరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

అశ్వత్థంలో భక్త జన సందోహం

పెద్దపప్పూరు: మండలంలోని అశ్వత్థం నారాయణ స్వామి క్షేత్రంలో కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని నారాయణ స్వామి, శ్రీ చక్ర భీమలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు. తలనీలాలు , కానుకలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ చిక్కేపల్లె శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రహ్మణ్యం తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేయించారు. ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా తాడిపత్రివాసులు కూచిపూడి నాట్య ప్రదర్శన చేశారు.

గుత్తి: గుత్తి, ఆర్ఎస్‌లలోని ప్రముఖ ఆలయాల్లో కార్తీక మాసాన్ని పురష్కరించుకొని ఆదివారం రాత్రి జ్వాలా తోరణం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గుత్తిలోని కాశీ విశ్వేశ్వర ఆలయం, నగరేశ్వరాలయం, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాలు, గుత్తి ఆర్ఎస్‌లోని అయ్యప్ప ఆలయం, గౌతమేశ్వరాలయాల్లో జ్వాలాతోరణం నిర్వహించారు.

పామిడి: పట్టణంలోని తగ్గుదేవాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో ఆదివారం రాత్రి చొక్కా దహనం (జ్వాలాతోరణ మహోత్సవం) కార్యక్రమం నిర్వహించారు. తగ్గుదేవాలయంలోని అనంత గజగరుడ లక్ష్మీ నారాయణస్వామి, కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని శోభాయానంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ జ్వాలా తోరణం నిర్వహించారు.